## ఆడబిడ్డ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూత


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, ఆగస్టు 5: ఉప్పల ఫౌండేషన్ ద్వారా ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. సిద్దిపేటకు చెందిన సమల శ్రీనివాస్, జ్యోతి దంపతుల కుమార్తె నిత్యశ్రీ వివాహం ఇటీవల నిశ్చయమైంది. శ్రీనివాస్, జ్యోతి దంపతులు ఆర్థిక పరిస్థితిని కొందరు శ్రీనివాస్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి ఉప్పల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెళ్లి కూతురు నిత్యశ్రీకి పుస్తె, మట్టెలు, చీర, గాజులను ఆయన అందజేశారు. కృష్ణమూర్తి, విజయలక్ష్మి, శ్రావన్‌గుప్త, లక్ష్మీనారా యణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



మన్సూరాబాద్, ఆగస్టు 5: పేద ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. నగరంలోని అల్వాల్, భరత్‌నగర్‌కాలనీకి చెందిన రమాకాంత్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందాడు. చికిత్సకు అయిన ఖర్చును భరించలేని స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు విషయాన్ని శ్రీనివాస్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయనిధి ద్వారా రూ. 27 వేలను మంజూరు చేయించారు. చెక్కును నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబానికి అందజేశారు. నాయకులు గడ్డం రామారావుగౌడ్ పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పుతో మాదిగలకు న్యాయం

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


మాదిగ ఉపకులాల నాయకులతో కలిసి డప్పు కొడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 5: దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో ముప్ఫై సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాలు ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటానికి న్యాయం లభించిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఏబీసీడీ వర్గీకరణను ఆమోదిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద మాదిగ, మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎస్సీ నాయకులతో కలిసి డప్పు కొట్టి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వలన మాదిగ ఉపకులాలకు అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన సముచిత న్యాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడాల రమేశ్, తూర్పాటి చిరంజీవి, మల్లెపాక యాదగిరి, కొంగర మహేశ్, రుద్రాల స్వామి, సుదర్శన్, కొత్తపేట ప్రభాకర్, ఏర్పుల గాలయ్య, బాలాజీ గైక్వాడ్, ఇటుకల యాదగిరి, జోగు నగేశ్, బోయ అంజయ్య, భిక్షపతి, జలందర్, నిర్మల, విజయలక్ష్మి, అనిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

బడంగ్‌పేట,ఆగస్టు5: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994 నుంచి 1995 కు చెందిన విద్యార్థులు సోమవారం వీఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అలనాటి ఉపాధ్యాయులను భాస్కర్‌రెడ్డి, భూపాల్ రెడ్డి, నర్సిహాచారిలను, ప్రస్తుత ఉపాధ్యాయుడు సత్తయ్యను పూర్వ విద్యార్థులు సత్కరించారు. చాలా కాలం తర్వాత కలిసిన విద్యార్థులు ఒకరికొకరు అలయ్ బలయ్ చేసుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఇలాంటి కలయిక ఎంతో తీపిజ్ఞాపకాలను మిగిలిస్తుందని చర్చించారు. పూర్వ విద్యార్థులు కందాడి మహిపాల్ రెడ్డి, రామిడి బ్రహ్మానందరెడ్డి, అలియాజ్ ఆనంద్ రెడ్డి, దేరంగుల యాదయ్య, ప్రేమ్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## అనాథ ఆశ్రమానికి నిత్యావసరాలు అందజేత

చంపాపేట, ఆగస్టు 5: చంపాపేట డివిజన్ పరిధి గాయత్రీనగర్ చౌరస్తాలోని నాగార్జున ది నెక్ట్స్ జెన్ పాఠశాల విద్యార్థులు సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధి సరస్వతి నగర్‌లోని వైదేహి అనాథ బాలికల ఆశ్రమానికి 5 క్వింటాళ్ల బియ్యం, 50 కిలోల కంది పప్పు విరాళంగా అందజేశారు. నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో చారిటీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వి ద్యార్థులు అనాథలకు తమవంతు సహకారం అందజేసేందుకు సమకూర్చిన నిత్యావసరాలకు యాజమాన్యం మరికొంత కలిపి ఆశ్రమానికి అందజేశారు.


సుబ్రమణ్యంనగర్ కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత,తదితరులు

## అనుమతులు లేకుండా వాణిజ్య సముదాయాలు


సమావేశంలో మాట్లాడుతున్న కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 5: జీహెచ్‌ఎంసీ అనుమతులు లేకుండా ప్రజా నివాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న వాణిజ్య సముదాయాలపై చర్యలు తీసుకోవాలని చిత్రసీమకాలనీ అధ్యక్షుడు జిన్న ప్రభాకర్‌రెడ్డి కోరారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి చిత్రసీమకాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెం. 36, 40, 41లోని ఖాళీగా ఉన్న ప్లాట్లలో కొందరు వ్యక్తులు షెడ్లను వేసి వాషింగ్ సెంటర్, టీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. సదరు ప్లాట్లకు ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి సహారాస్టేట్స్‌కాలనీ, జడ్జెస్‌కాలనీ, చిత్రసీమకాలనీలో ఉన్న ప్రైవేటు స్కూల్‌కు ప్రతి రోజు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని పేర్కొన్నారు. కాలనీల ప్రజలు, స్కూల్ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సదరు నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సభ్యులు మాధవరెడ్డి, రాఘవరెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## కాలనీల్లో సామాజిక భవనాల ఏర్పాటు


ప్రహరీ, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, ఆగస్టు 5: కాలనీవాసుల సౌకర్యార్థం మూసారాంబాగ్ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో సామాజిక భవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కృష్ణతులసీ నగర్‌లోని కమ్యూనిటీహాల్ చుట్టూ రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో సామాజిక భవనాలు మల్టీపర్పస్‌గా ఉపయోగపడేలా నిర్మిస్తున్నామని, సభలు, సమావేశాలు, శుభకార్యాలు నిర్వహించుకునేలా, వాకింగ్ చేసుకునేలా కాలనీవాసులకు అన్నివిధాల ఉపయోగపడేలా నిర్మిస్తున్నామని ఆమె తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి కాలనీవాసులకు వినియోగంలోకి తేవాలని, అధికారులకు కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు కొంగర ప్రవీణ్, జయరాజ్, రఘు, యాదగిరి సురేందర్ పాల్గొన్నారు.


స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి వెంకట్, ఎంపీడీవో సరిత

## మొక్కలు నాటి సంరక్షించాలి

కందుకూరు, ఆగస్టు 5 : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకట్ కోరారు. ఈ నెల 9వ తేదీ వరకు ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అడవులు అంతరించి పోవడం వల్ల వర్షాలు కురియడం లేదని పేర్కొన్నారు. రోగాల బారిన పడకుండా జాగ్రత్తలను తీసుకోవాలని కో రారు. అందుకోసం ప్రజలు సహకరించాలన్నారు. ఎంపీడీవో సరిత, డీఎల్‌పీఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం కవిత, పంచాయతీ కార్యదర్శి సురేందర్, డ్వాక్రా లీడర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, డీసీ తిప్పర్తి యాదయ్య

మన్సూరాబాద్, ఆగస్టు 5: సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండేందుకు గాను ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి ఈనెల 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి వినాయక్‌నగర్ కాలనీ నుంచి ఆయిల్ మిల్ మీదుగా ఉన్న చెత్త వ్యర్థాలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల తొలగింపు, దోమల నివారణ, చెరువుల సంరక్షణ, నాలాల క్లీనింగ్, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ తిప్పర్తి యాదయ్య, డీఈ లావణ్య, సిబ్బంది బలరాం, యాదగిరి, మేదా, చంద్రశేఖర్‌రెడ్డి, మమత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**ఆర్కేపురం డివిజన్‌లో...**

ఆర్కేపురం, ఆగస్టు 5 : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీ, ఎన్టీఆర్‌నగర్‌లో చెత్తవేస్తున్న ప్రదేశంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది దితో ముగ్గులు వేసి బతుకమ్మలను పెట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రావు, మారం సుజాతారెడ్డి, సిబ్బంది కీర్తి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లింగోజిగూడ డివిజన్‌లో...**

చంపాపేట, ఆగస్టు 5: సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 5 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులు లింగోజిగూడ డివిజన్ పరిధిలో నిర్వహించారు. మొదటి రోజు తపోవన్ కాలనీ సరూర్‌నగర్ చెరువు వెనకాల ఉన్న చెత్త వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, శానిటేషన్ డీఈ వెంకటేశం, సిబ్బంది స్వప్న, ఉపేందర్, కాలనీ వాసులు వెంకటేశ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవి యాదవ్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.


హరిపురి కాలనీలో చెత్తవేసే ప్రదేశంలో ముగ్గులు వేసి బతుకమ్మలను పెట్టిన సిబ్బంది


లింగోజిగూడ డివిజన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

# శుభ్రత అందరి బాధ్యత


స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా

ఎల్బీనగర్, ఆగస్టు 5 : పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా ప్రతి ఖాళీస్థలంలో మొక్కలు నాటి పచ్చదనంతో నింపాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. ఎల్బీనగర్ జోన్‌లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సరూర్‌నగర్ సర్కిల్ కొత్తపేట డివిజన్‌లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్ పవన్‌కుమార్, ఉప కమిషనర్ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా శుభ్రత అందరి బాధ్యత అని అన్నారు.

**పచ్చదనం పై అవగాహన కల్పించాలి**

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా స్వచ్ఛదనం -పచ్చదనం పై ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. స్వచ్ఛదనం పచ్చదనం పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి బడంగ్‌పేటలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ రఘుకుమార్, మహేశ్వరంలో ఎంఈవో కృష్ణయ్య, తుక్కుగూడలో కమిషనర్ వెంకట్రామ్, మీర్‌పేటలో అధికారులు కార్పొరేటర్లు కలిసి ర్యాలీలు నిర్వహించి మొక్కలు నాటారు.

**సైదాబాద్ డివిజన్‌లో...**

సైదాబాద్: పరిసరాల పరిశుభ్రతను పాటించటానికి కాలనీవాసులందరూ భాగస్వాములు కావాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్బీహెచ్ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ డీసీ జయంత్, జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో...**

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యంనగర్ కాలనీ వార్డు కార్యాలయం వద్ద జరిగిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కార్పొరేటర్ జంగం శ్వేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న వ్యర్థ మట్టి కుప్పలను తొలగించి, రోడ్ల పరిశుభ్రత కొనసాగించిన అనంతరం కాలనీవాసులకు మొక్కలను పంపిణి చేసి, పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, సంతోష్‌నగర్ సర్కిల్ యూసీడీ విభాగం ప్రాజెక్టు అధికారి రత్నమాల, వార్డు ఇన్‌చార్జి వాసివుద్దీన్, హార్టికల్చర్ మేనేజర్ సుష్మ, ఫక్రుద్దీన్, యాదయ్య, శ్రీనివాస్‌రావు, జవాన్ కృష్ణ, నరేందర్, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, సందప్ సాగర్, సాయిసాగర్, వినోద్, నాగరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌లో...**

హయత్‌నగర్: ఇంటి ఆవరణంతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని జీహెచ్‌ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య సూచించారు. సోమవారం స్వచ్ఛదనం.,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి ద్వారకామయినగర్ కాలనీలో చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**సచివాలయనగర్ కాలనీలో..**

నస్థలిపురం: పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య అన్నారు. సోమవారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ సచివాలయనగర్ కాలనీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు.

హస్తినాపురం డివిజన్ భూపేశ్‌గుప్తా నగర్ కాలనీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ హాజరై మొక్కలు నాటారు.

**సరూర్‌నగర్ డివిజన్‌లో ..**

ఆర్కేపురం: పరిసరాల పరిశుభ్రతతోనే అనారోగ్యాల బారిన పడకుండా ఉండవచ్చని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం సరూర్‌నగర్ డివిజన్‌లో వివిధ కాలనీల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ హాజరయ్యారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరంక్షించేందుకు పాటుపడాలన్నారు.


చెత్తపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డీసీ యాదయ్య, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి


సైదాబాద్ ఎస్బీహెచ్ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి


బడంగ్‌పేటలో నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత , కమిషనర్ రఘుకుమార్


పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా


తుక్కుగూడలో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్ వెంకట్‌ట్రామ్ తదితరులు


సచివాలయనగర్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, డీసీ డాక్టర్ తిప్పర్తి యాదయ్య తదితరులు


సరూర్‌నగర్ డివిజన్‌లో చెత్తవేస్తున్న ప్రదేశాన్ని శుభ్రం చేసి బోనాలను ఉంచిన జీహెచ్‌ఎంసీ సిబ్బంది